## వికలాంగులకు దాతల సాయం స్ఫూర్తిదాయకం

కృత్రిమ కాళ్లు పొందినవారితో ప్రసాద్, ప్రజ్వల్

**ఆగిరిపల్లి** :వికలాంగులకు దాతల సహకారం ఎంతో స్ఫూర్తిదాయకమని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ అన్నారు. ధనశిక్ష ఛారిటీస్ సంస్థ సహకారంతో ఆదివారం మండల పరిధిలోని తోటపల్లిలో ఉన్న కృత్రిమ అవయవ కేంద్రంలో 15 మంది వికలాంగ బాలలకు కృత్రిమ కాళ్లను అందించారు. ఈ సందర్భంగా ధనశిక్ష సంస్థ డైరెక్టర్ ప్రజ్వల్ సుంద్రు మాట్లాడుతూ హీల్ సంస్థ అందిస్తున్న సేవలకు ఆకర్షితులై తమ సంస్థ తరపున ఇప్పటివరకు 28 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్లను అందించడంతో పాటు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధనశిక్ష ప్రతినిధులు సమీర్, లక్ష్మణ్, రితేష్, స్నేహిత్, ఖాదర్, హీల్ ప్రిన్సిపల్ బి.సాయిబాబు పాల్గొన్నారు.

# మండలి విజేత ఎవరు..?

**నేడే టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ - తేలనున్న అభ్యర్థుల భవితవ్యం - ఫలితాలపై అందరిలోనూ ఉత్కంఠ**

**ప్రజాశక్తి - ఏలూరు, కాకినాడ**

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల కోసం ఆరు జిల్లాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మండలి పోరులో గెలిచేదెవరంటూ ఈ జిల్లాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ సోమవారం జరగనుండడంతో అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. కాకినాడ జెఎన్‌టియు ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని 116 కేంద్రాల్లో 92.62 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 16,737 మంది ఓటర్లుగాను, 15,502 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓట్ల లెక్కింపునకు సిద్ధమైన కౌంటింగ్ కేంద్రం



ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేసిన బాక్సులు

**భారీ భద్రత నడుమ కౌంటింగ్..**

పోలింగ్ అనంతరం బ్యాలెట్ బ్యాక్స్‌లను అత్యంత భద్రతా ఏర్పాట్లతో గురువారం రాత్రి కాకినాడ జెఎన్‌టియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. అక్కడ సాయుధ దళాలు, సిసి కెమెరాల నిఘాతో పటిష్టమైన రక్షణలో ఉంచారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ సన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో భారీ భద్రత నడుమ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉండడం వల్ల ప్రక్రియ త్వరగానే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రిటర్నింగ్ అధికారి, ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో ఉదయం 6.30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరుస్తారు. బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ కేంద్రాలకు తరలించి ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమవుతుంది.

**లెక్కింపు ప్రక్రియ ఇలా...**

జెన్‌టియు ఆవరణలోని అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ కింద ఫ్లోర్‌లో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 14 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 9 రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. మెయిన్ కౌంటింగ్ రెండు రౌండ్లలో పూర్తి చేస్తారు. దాదాపు 140 మంది సిబ్బంది కౌంటింగ్‌లో పాల్గొంటారు. స్ట్రాంగ్ రూమ్‌లను పోటీచేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో తెరుస్తారు. ఉదయం 6 గంటల వరకూ పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌కు చేరుకోవాలి. బ్యాలెట్ బాక్సులు ముందుగా ఏజెంట్లచే పరిశీలించి వారి సంతకం తీసుకున్న తర్వాతే తెరుస్తారు. లెక్కింపు కేంద్రంలోకి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు సెల్‌ఫోన్లు గాని, పెన్నులు, పుస్తకాలు గానీ తేవడాన్ని అనుమతించరు. ఏజెంట్లకు ఎన్నికల అధికారులే పెన్సిళ్లు, నోట్‌బుక్‌లు అందిస్తారు. 116 పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఓట్ల లెక్కింపు చేపడతారు. ఒక్కో టేబుల్‌పై బ్యాలెట్ పత్రాలను ఉంచిన అనంతరం 25 బ్యాలెట్ పత్రాలకు ఒకటి చొప్పున కట్ట కడతారు. కట్ట కట్టిన బ్యాలెట్ పత్రాలను తెరిచి అందులో చెల్లనివి, చెల్లుబాటయ్యే ఓట్లను రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో వేరు చేస్తారు. మొదటి ప్రాధాన్య ఓట్లను అభ్యర్థుల వారీగా లెక్కిస్తారు. ఇలా 14 టేబుళ్లపైనా ఏకకాలంలో ప్రక్రియ జరుగుతుంది. టేబుల్‌కు వేయి చొప్పున 14 వేల ఓట్లు ఏకకాలంలో లెక్కిస్తారు. డౌట్ ఉన్న ఓట్లను ప్రతి టేబుల్ వద్దా ఉన్న వేరే బాక్స్‌లో వేస్తారు. వాటిని రిటర్నింగ్ అధికారి, అభ్యర్థి, ప్రధాన ఏజెంట్ సమక్షంలో ఎవరికి ఏయే ఓట్లు పడ్డాయి, అందులో చెల్లనివి ఏయే ఓట్లు అనేది తేలుస్తారు. రెండో మెయిన్ రౌండ్లో మిగిలిన ఓట్లను మొదటి ప్రక్రియ మాదిరిగానే లెక్కిస్తారు. మిగిలిన ఎన్నికలకు భిన్నంగా ప్రిఫరెన్సియల్ ఓటింగ్ విధానంలో జరిగే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో పాటు, అవసరమైనప్పుడు బదిలీ ద్వారా తదుపరి ప్రాధాన్యతా ఓట్లను కూడా లెక్కిస్తారు.

మొత్తం పోలైన ఓట్లలో వాలీడ్ ఓట్లను రెండుతో భాగించగా వచ్చిన సంఖ్యకు ఒకటి కలిపి విజేతను నిర్ణయించేందుకు అవసరమైన కోటా సంఖ్యను నిర్ధారిస్తారు. ఎవరైనా ఒక అభ్యర్థికి నిర్దేశిత కోటా సంఖ్య ఓట్లు వచ్చే వరకూ ఎలిమినేషన్ రౌండ్లు నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు.

**7 గంటల సమయం..?**

ఈసారి ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. 15,502 ఓట్లు లెక్కించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో లెక్కింపునకు దాదాపు 7 గంటల సమయం పట్టనుంది. ఓట్లను కట్టలు కట్టడానికి 4 గంటల సమయం పట్టే అవకాశం ఉంది. అంటే ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ కట్టలు కట్టే ప్రక్రియ జరుగుతుంది. ఆ తర్వాత మొదటి రౌండ్ ఫలితం మధ్యాహ్నం సుమారు రెండు గంటల్లోపే తెలిసే అవకాశం ఉంది. మొత్తం ఫలితాలు తెలియాలంటే సాయంత్రం 4 గంటల వరకూ సమయం పట్టే అవకాశం ఉంది. అయితే మొదటి రౌండ్‌లోనే మొదటి ప్రాధాన్యతా ఓట్లలో స్పష్టత వస్తే విజేత ఎవరనేది ఒక అంచనా వస్తుందని ఏజెంట్లు చెబుతున్నారు. పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను తీసేయగా మిగిలిన ఓట్లలో తొలి ప్రాధాన్యత ఓట్లు సగానికంటే ఒకటి ఎక్కువ వస్తే వారిని విజేతగా పరిగణిస్తారు.

**గెలిచేదెవరు...?**

ఉపాధ్యాయ ఎంఎల్‌సి పోరు ఈ సారి కూడా అడ్డదారుల్లో విజయం సాధించాలనుకునే వారికి వ్యతిరేకంగా సాగినట్లు కనిపిస్తుంది. బరిలో ఆరుగురు అభ్యర్థులు ఉండగా ప్రధానంగా ఇద్దరి మధ్య పోటీ నెలకొంది. 30 వరకూ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపర్చిన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి, తూర్పుగోదావరి జిల్లా మండపేటకు చెందిన రిటైర్డ్ అధ్యాపకులు గంధం నారాయణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంది. గతంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులను ప్రలోభాలకు గురిచేసి గెలవాలని ప్రయత్నాలు జరిపిన కార్పొరేట్ అభ్యర్థులు పరాజయం చెందారు. ఈ సారి కూడా అదే సీను పునరావృతం కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నిరంతరం ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాటాలు జరపడమే కాకుండా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సాబ్జీకు ఎక్కువ మద్దతు దక్కిందని పిడిఎఫ్ భావిస్తుంది.

**స్ట్రాంగ్ రూమును సందర్శించిన జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ..**

జెన్‌టియులోని బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌ను ఆదివారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఆయన పరిశీలించారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారధి

## ప్రణాళికతో గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించాలి

**మంత్రి కొలుసు పార్థసారధి**

**ప్రజాశక్తి - నూజివీడు**

ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టంచేశారు. ఆదివారం నూజివీడు ఆర్అండ్‌బి విశ్రాంత భవన సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పనుల ప్రగతిపై హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అర్హులైన పేదలకు సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రణాళికా బద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పని చేయాలన్నారు. గతంలో తాము ఇచ్చిన వంద రోజుల ఇళ్ల నిర్మాణ స్కీం టార్గెట్ ఎందుకు పూర్తి చేయలేకపోయారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన సమయానికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఎన్ని ఇళ్లు నిర్మించారు, ఇంకా ఎన్ని నిర్మించాల్సి ఉంది అని మంత్రి ప్రశ్నించగా సమగ్ర వివరాలు అధికారుల దగ్గర లేకపోడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందజేయకపోతే అంతిమంగా లబ్ధిదారుడు నష్టపోతాడని తెలిపారు. ఇచ్చిన టార్గెట్ నిర్ణీత సమయంలో పూర్తి చేయడంలో అలసత్యం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నగదు సకాలంలో అందించాలని సరైన సమయంలో సొమ్ము అందకపోతే ఇళ్లు నిర్మించే లబ్ధిదారుడు నష్టపోతాడని ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూసే బాధ్యత అధికారులదే అన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపకారవేతన పరీక్ష

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉపకార వేతన పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేంద్రాలలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 2,788 మంది విద్యార్థులకు గాను 2,566 మంది హాజరయ్యారు. 222 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి 6 సెంటర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు 12 సెంటర్లను సందర్శించారు. ఏవిధమైన మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని డిఇఒ తెలిపారు.

## సిపిఎం 26వ మహాసభ జయప్రదానికి పిలుపు

**వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన నేతలు**

ఆగిరిపలి : వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

**ప్రజాశక్తి - ఆగిరిపల్లి**

ఈ నెల 13, 14, 15 తేదీల్లో బుట్టాయగూడెంలో జరిగే సిపిఎం 26వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు కోరారు. ఆదివారం ఆగిరిపల్లి సిపిఎం కార్యాలయంలో జిల్లా మహాసభ వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు, నాయకులు ముత్యాల నరేష్, షేక్ జహాంగీర్ బాషా, సత్తు కోటేశ్వరరావు, ముల్లంగి సుభాకర్ పాల్గొన్నారు.

**జంగారెడ్డిగూడెం :** ఈ నెల 13, 14, 15 తేదీల్లో బుట్టాయగూడెంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 26వ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జంగారెడ్డిగూడెం పట్టణ కన్వీనర్ పసుల సూర్యారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఎం పట్టణ రెండో శాఖ ఆధ్వర్యంలో స్థానిక తొమ్మిదో వార్డులోని అమ్మ వెల్డింగ్ వర్క్స్‌లో మహాసభ వాల్‌పోస్టర్లను సూర్యారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం విచ్చేస్తున్నారని తెలిపారు. వారు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సమస్యలు పలు అంశాల పైన అధ్యయనం చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తారన్నారు. 13వ తేదీన బుట్టాయగూడెంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. 14, 15 తేదీల్లో జిల్లా ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. 13వ తేదీన బుట్టాయగూడెంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలో జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు జరిపే సిపిఎంకు ప్రజలందరూ విరాళాలు ఇచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు దానికి వ్యతిరేకంగా ధరలను భారీగా పెంచడం చాలా దారుణమని, ప్రజలందరూ సిపిఎం పోరాటాలకు అండగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు యు.సత్యనారాయణ, షేక్ మాబు సుభాని, శాఖ సభ్యులు వంగ గోపి, తొమ్మిదో వార్డు వ్యక్తులు నీలి కృష్ణ, సోమరాజు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

**జీలుగుమిల్లి :** సిపిఎం ఆధ్వర్యంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య పిలుపునిచ్చారు. మండలంలోని అంకన్నగూడెం, జగన్నాధపురంలో మహాసభ జయప్రదం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లకోసారి జరిగే జిల్లా మహాసభ మొట్టమొదటిసారిగా పోరాటాల కేంద్రమైన బుట్టాయగూడెంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నారన్నారు. మారుమూల గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కారం నాగ దుర్గ, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెం :** కొయ్యలగూడెంలో సిపిఎం మండల కన్వీనర్ శుక్లబోయిన రాంబాబు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తిదారులు, దళితులు, గిరిజనులు, ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మనోజ్‌కు నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డు

**పలువురి అభినందన**

అవార్డు అందుకుంటున్న డాక్టర్ మనోజ్

**ప్రజాశక్తి - ముదినేపల్లి**

నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని డాక్టర్ అంబుల మనోజ్ అన్నారు. అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ అంబుల మనోజ్ నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డును హైకోర్టు జస్టిస్ సురేపల్లి నంద చేతులమీదుగా హైదరాబాద్‌లో ఆదివారం అందుకున్నారు. డాక్టర్ అంబుల మనోజ్ ఎంతోమంది పేదప్రజలకు వైద్యం చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సేవగా స్పందించి తనకున్న ఆస్తిలో కొంత భాగాన్ని అమ్మి పోలవరం ప్రాజెక్టు కోసం, రాజధాని నిర్మాణం కోసం, హైకోర్టు ఉన్నత న్యాయస్థాన అభివృద్ధి కోసం, రహదారుల కోసం సుమారుగా రూ.40 లక్షలు సిఎం చంద్రబాబు నాయుడును స్వయంగా కలిసి తన వంతుగా విరాళం అందించారు. ప్రజాసేవ చేస్తూ మానవత్వంతో ఎనలేని కృషి చేశారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి తన వంతు ఆర్థిక సహాయాన్ని చేస్తూ కటిక నిరుపేదల కుటుంబాలకు వైద్యం చేస్తూ మందులను అందిస్తూ ప్రజా సేవ చేస్తున్న డాక్టర్ అంబుల మనోజ్‌కి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డు 2024వ సంవత్సరానికి అవార్డు అందుకోవడం పట్ల ముదినేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవార్డు పంపిణీ కార్యక్రమానికి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి, సత్యవోలు రాంబాబు, ప్రైమ్ 9 టీవీ ఛైర్మన్ శ్రీనివాస్, ప్రైమ్ 9 టీవీ సిఇఒ కిషోర్ పాల్గొన్నారు.

# పప్పులు ఉడుకుతున్నాయ్..
# నూనెలు కాగుతున్నాయ్..!

**ఆకాశాన్నంటిన పప్పులు, వంట నూనెల ధరలు**
**కిలో కందిపప్పు రూ.175, మినపప్పు రూ.115**
**శెనగనపప్పు, పెసరపప్పు ధరలదీ అదేదారి**
**కిలో వంట నూనె ధర రూ.140 నుంచి రూ.155 వరకూ**
**వెల్లుల్లి కిలో రూ.400 దాటగా, ఎండు మిర్చి కిలో రూ.240**
**అత్యధిక కూరగాయల ధరలు కిలో రూ.60పైనే**
**ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

పప్పులు, వంటనూనె, కూరగాయల ధరలు ప్రజలకు అందనంత ఎత్తుకు చేరాయి. ధరలను అదుపుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. వెల్లుల్లి, ఎండుమిర్చి వంటి నిత్యావసర ధరలు సైతం ఆకాశాన్నంటడంతో జనం బతుకులు భారంగా మారాయి. తాము ఏంచేసినా పప్పులు ఉడుకుతున్నాయ్ అని ప్రభుత్వాలు భావిస్తున్న పరిస్థితి. పౌష్టికాహారంలో కీలక పాత్ర పోషించే పప్పుల ధరలు పెరిగిపోవడంతో సామాన్యుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రస్తుతం మార్కెట్లో ధరలు చూసి జనం బెదిరిపోతున్నారు. కిలో కందిపప్పు రూ.175 పలుకుతుండగా, మినపప్పు రూ.115, శెనగపప్పు రూ.105, పెసరపప్పు రూ.120, వేపుడు శెనగపప్పు కిలో రూ.125 వరకూ పలుతుకున్నాయి. దీంతో గతంలో కిలో పప్పు ఉపయోగించే కుటుంబాలు ఇప్పుడు అరకిలో ఉపయోగిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో పౌష్టికాహార లోపంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న పరిస్థితి నెలకొంది. సబ్సిడీపై కొన్ని సరుకులు అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయి. గతంలో నెలవారీ సరులకు ఖర్చు రూ.రెండు వేలు వెచ్చించే కుటుంబాలు ఇప్పుడు ఏకంగా రూ.నాలుగు వేలకు పైగా వెచ్చించాల్సిన పరిస్థితి. సామాన్య ప్రజానీకం రోజంతా కష్టపడితే వచ్చే సొమ్ము రూ.400 మాత్రమే. నెలలో 20 రోజులకు మించి పనులుండవు. నెలకు ఎక్కువగా లెక్కించినా రూ.ఎనిమిది వేలకు మించి ఆదాయం రాని పరిస్థితిలో జిల్లాలో లక్షల కుటుంబాలు ఉన్నాయి. మాల్స్, వ్యాపార దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు రూ.ఏడు నుంచి రూ. తొమ్మిది వేల వరకూ మాత్రమే వేతనాలు అందుకుంటున్నారు. అంతంతమాత్రం ఆదాయం ఉన్న కుటుంబాలు ఈ ధరలతో బతుకు నెట్టుకురాలేక నానా ఇబ్బందులు పడుతున్నాయి. పప్పుల ధరలతోపాటు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల చూసి జనం వణికిపోతున్నారు.

**వెల్లుల్లి, ఎండుమిర్చి ధరలు పైపైకి..**

ఆరోగ్య రీత్యా వంటింట్లో అధికంగా ఉపయోగించే వస్తువు వెల్లుల్లి. ప్రస్తుతం వెల్లుల్లి ధర కిలో రూ.400 పలుకుతోంది. పావు కిలో అయితే రూ.110 తీసుకుంటున్నారు. దీంతో వెల్లుల్లి కొనుగోలు చేయాలంటే జనం భయపడే పరిస్థితి నెలకొంది. రోజూ తాలింపుల్లో ఉపయోగించే ఎండుమిర్చి ధర

ఏకంగా కిలో రూ.240లకు చేరింది. దీంతో తాలింపుల్లో ఎండుమిర్చి వేయాలంటేనే జనం వణికిపోతున్నారు. విజయ్ ఆయిల్ రూ.155 వరకూ పలుకుతుండగా సన్ ఫ్లవర్ వంటి మిగిలిన వంట నూనెల ధరలు కిలో రూ.140 వరకూ పలుకుతున్నాయి. పంచదార, ఇడ్లీ రవ్వ, బొంబాయి రవ్వ వంటి నిత్యావసర వస్తువుల ధరలు సైతం భారీగా పెరిగిపోయాయి. దీంతో సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. కూరగాయల ధరలు సైతం అంతేస్థాయిలో మండిపోతున్నాయి. కిలో అల్లం పాతది రూ.120 పలుకుతోంది. క్యారెట్ కిలో రూ.64, కాప్సికమ్ కిలో రూ.76 ఇలా ప్రతి కూరగాయ ధర కిలో రూ.60పైనే పలుకుతోంది. ప్రభుత్వం కేవలం ఉల్లిపాయల గురించి మాత్రమే మాట్లాడుతూ కాలక్షేపం చేస్తోంది. అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్న ధరలతో సామాన్యుల బతుకులు రోజురోజుకూ కష్టంగా మారుతున్నాయి. దీంతో ప్రతి వస్తువూ తక్కువ పరిణామంలో కొనుగోలు చేస్తున్నారు. దీంతో తగినంత మోతాదులో పౌష్టికాహారం అ ం ద క అనారోగ్యం పాలవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అధికారంలోకి రాకముందు ధరలు పెరిగిపోయాయంటూ గగ్గోలు పెట్టిన కూటమి పార్టీలు ఇప్పుడు నోరు మెదపడం లేదు. ధరలు అదుపుచేసి జనాలపై పెనుభారాలు తగ్గించాలని అంతా కోరుతున్నారు.

**పప్పులు.. ఇతర వస్తువుల ధరలు..**

| వస్తువు | కిలో ధర రూ. |
|---|---|
| కందిపప్పు | 175 |
| మినపప్పు | 115 |
| పచ్చిశెనగపప్పు | 105 |
| పెసరపప్పు | 120 |
| వేపుడు శెనగనప్పు | 125 |
| చింతపండు | 120 |
| ఎండుమిర్చి | 240 |
| వెల్లుల్లి | 400 |
| బెల్లం | 58 |
| పంచదార | 45 |
| బొంబాయి రవ్వ | 50 |
| ఇడ్లీ రవ్వ | 45 |

**కూరగాయల ధరలు.. రైతు బజార్‌లో**

| కూరగాయ | కిలో ధర రూ. |
|---|---|
| బీన్స్ | 80 |
| కాప్సికమ్ | 76 |
| అల్లం పాతది | 120 |
| క్యారెట్ | 64 |
| బీట్ రూట్ | 60 |
| ఉల్లి పాయలు | 55 |
| చిలకడదుంప | 60 |
| కంద | 68 |
| క్రపెండ్లం | 40 |
| చామదుంప | 44 |
| బంగాళ దుంపలు | 38 |

**వంట నూనెల ధరలు**

| నూనెల రకాలు | ధర కిలో రూ. |
|---|---|
| సన్‌ఫ్లవర్ | 140 |
| విజయ ఆయిల్ | 155 |
| పామాయిల్ | 132 |
| ఫ్రీడం ఆయిల్ | 145 |

## బైక్‌ను ఢీకొన్నలారీ : ఇద్దరు మృతి

**ఒకరికి తీవ్ర గాయాలు**

**జీలుగుమిల్లి:** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఒకరు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పి.నారాయణ పురం గ్రామానికి చెందిన పి.మనోజ్ తెలంగాణ రాష్ట్ర పరిధిలోని చీపురుగూడెంలో కౌలుకు వేరుశనగ పంట వేశాడు. ఈ క్రమంలో ఆ పంటకు మందు కొట్టేందుకు పి.నారాయణపురం గ్రామానికి చెందిన వీరభద్రాన్ని, పాపిడిగూడెం గ్రామానికి చెందిన బద్దె వెంకటేష్ అనే కూలీలను బైక్‌పై ఎక్కించుకుని ఆదివారం ఉదయం చీపురుగూడెం బయలు దేరారు. నారంవారిగూడెం సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ వీరి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మనోజ్ (27), వెంకటేష్ (40)లు అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన వీరభద్రాన్ని రాజమండ్రిలోని ప్రయి వేట్ ఆసుపత్రికి తరలించారు. మనోజ్, వెంకటేష్ మృతదేహా లకు అశ్వారావుపేట ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వ హించిన అనంతరం స్వగ్రామా నికి తరలించారు. వారి కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఇద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులను పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పరామర్శించారు. తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మనోజ్, వెంకటేష్ మృతదేహాలు

ధాన్యం ఆరబెడుతున్న రైతులు

## తుపాన్ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - ముసునూరు

తుపాన్ హెచ్చరికలతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. నైరుతి బంగాళఖాతాంలో వాయుగుండంగా మారడంతో బలమైన ఈదురుగాలులు, తుపాన్‌గా మారుతుందని వాతావరణ శాఖాధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేయడంతో ఖరీఫ్ సీజనల్‌తో మొదలై చేతికొచ్చిన వరి పంట, పత్తి పంటలు నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మత్యకారులు సముంద్రంలోకి వేటకు వెళ్లరాదని వాతవరణ విపత్తు సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో పంట పొలాల్లో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలని వ్యవసాయాధికారులు సూచనలు, సలహాలు చేస్తున్నారు. గ్రామ సచివాలయాల అధికారుల ద్వారా అప్రమత్తమయ్యేలా, పండించిన ధ్యాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని మండల రైతులకు తెలిపారు. మండలంలోని 16 గ్రామాల్లోని ఖరీఫ్ సీజన్‌కు 5410 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, సుమారు 1.50 లక్షల క్వింటాళ్ల ధ్యాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయడం ప్రారంభించగా ఈ తుపాన్ ప్రభావంతో వరి పంటతో పాటు పత్తి పంట రైతులు ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితి ఉందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడు వర్షం కురిస్తే రబీ సీజన్‌లోని పంటలైనా పొగాకు, మొక్కజొన్న పంటలు ఎర్రపడిపోవడం, వేరుకుళ్ల తెగుళ్లు ఆశించడం వంటి బారిన పడి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొగాకు పంటలో ఇప్పటికే పలు గ్రామాల్లో వేరుకుళ్ల తెగుళ్లు ఆశించి పంటలు కూడా నష్టపోవడం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తుపాన్ ప్రభావంతో నష్టపోతున్న తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## యామినికి వెంకటేశ్వరరావు అభినందన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

భారత జాతీయ మహిళా సమాఖ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జాతీయ సమితి సభ్యురాలిగా ఏలూరుకు చెందిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని ఎన్నికైనందుకు బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు 22వ జాతీయ మహాసభ జరిగిందని, మహాసభ చివర రోజు ఆదివారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో జాతీయ సమితి సభ్యులుగా ఏలూరుకు చెందిన యామిని ఎన్నిక కావడం అభినందనీయమని వెంకటేశ్వరరావు తెలిపారు.

## అనారోగ్య బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - కుక్కునూరు

డెంగీ జ్వరంతో బాధపడుతూ విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని తిరిగి వచ్చిన వైసిపి గొమ్ముగూడెం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గుమ్మల దేవరసత్యంను పోలవరం మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు ఆదివారం పరామర్శించారు. అలాగే గుండెకు సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి దాసారం గ్రామ నాయకుడు వర్షభాస్కర్ పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొస్తే అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించినవారిలో పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మల్లెల చంటినాయుడు, వైస్ ఎంపిపి-1 రాజేష్, ఎంపిటిసి సాధు, నాయకులు కామినేని వెంకటేశ్వరరావు, ఎస్.రాము, కె.కృష్ణంరాజు, శ్రీను, పవన్, రాయల సత్తి, కోమళ్ల రాంబాబు, పెద్దిపల్లి రామయ్య, ఆవుల బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

## నేడు మండల కేంద్రాల్లో నిరసన : సిపిఐ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అదానీ గ్రూప్ కంపెనీల అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, గత రాష్ట్ర ప్రభుత్వం ఆదానీ కంపెనీలతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా డిసెంబర్ తొమ్మిదో తేదీ సోమవారం అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని, అధిక ధరలను అరికట్టాలని, భారతదేశంలో నిరుద్యోగం నిర్మూలించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టి స్థానిక తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపును ఏలూరు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో జయప్రదం చేసేందుకు పార్టీ నాయకత్వం బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

## పాత పట్టిసీమలో హోమియో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - పోలవరం

హోమియోపతి వైద్యం గ్రామీణా ప్రాంతాల్లోని అందరికి అందించాలనే సంకల్పంతో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని శ్రీ రామకృష్ణ గీతాశ్రమ నిర్వాహకురాలు నందుల స్వరాజ్యలక్ష్మి తెలిపారు. పోలవరం మండలం పాత పట్టిసీమలోని శ్రీరామకృష్ణ గీతాశ్రమంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకురాలు నందుల స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వరల్డ్ టీచర్స్ ట్రస్ట్, మాస్టర్ ఇకె ఉచిత హోమియో వైద్య సేవా సహకరంతో ఉచిత హోమియోపతి మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ మెడికల్ క్యాంపులను ప్రతి నెల మొదటి, మూడో ఆదివారాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సుమారు 70 మంది రోగులు హోమియోపతి చికిత్స పొందారన్నారు. మందులను కూడా ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. హోమియో మెడికల్ క్యాంపునకు దీర్ఘకాలిక రోగులు ఎక్కువ మంది వస్తున్నారని తెలిపారు. థైరాయిడ్, కీళ్లనొప్పులు, తలనొప్పి, గ్యాస్ట్రిక్ సమస్యలకు వైద్యం చేయించుకోవటానికి అధికంగా వస్తున్నట్లు వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీరా విజయబాబు, కరిబండి రామకృష్ణ, తెలగంశెట్టి నాని, గవర వాసు, రాయుడు లక్ష్మి పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని కోడిగూడెంలో 50 మందికి పైగా వైసిపి కార్యకర్తలు కోడిగూడెం టిడిపి కూటమి నాయకుల సమక్షంలో టిడిపిలోకి చేరారని ఆ పార్టీ ద్వారకాతిరుమల మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రేగంటి రాంబాబు తెలిపారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.

## నేరాలు - ఘోరాలు

### వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని ఎపిగుంటలో నాటుసారా తయారీ కేంద్రంపై దాడి చేసి వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి వ్యక్తిని అరెస్టు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి.అశోక్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న టి.నరసాపురం మండలం ఎపిగుంట గ్రామంలో నాటు సారా స్థావరాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఎపిగుంట గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 25 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని నాటు సారా తయారీకి ఉపయోగించే పది ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన సుమారు వెయ్యి లీటర్ల బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి, అతనిపై స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐ ఆర్‌విఎల్.నరసింహరావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

# ప్రజలకు మరింత మెరుగైన సేవలు

## జిల్లా ఉపరవాణా కమిషనర్ షేక్ కరీం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రవాణా శాఖ మరో అడుగు ముందుకు వేసి వాహన్ అప్లికేషన్ లో వాహనాల వివరాలు సేవలు పొందుపరచడమే కాకుండా దేశవ్యాప్తంగా సారధి అప్లికేషన్ ద్వారా వాహన చోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ లు మంజూరు చేస్తున్నామని జిల్లా ఉపరవాణా కమిషనర్ షేక్ కరీం తెలిపారు

**ప్రశ్న : నిబంధనలకు విరుద్ధంగా అంబులెన్సులు నడుస్తున్నాయన్న అంశంపై మీ స్పందన ఏమిటి?**

**డిటిసి :** అంబులెన్సుల నిర్వాహకులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాము. రవాణా చట్టం ప్రకారం అంబులెన్స్‌ల నిర్వాహకులు నిర్ణీత దూరాలకు నిర్ణీత రుసుములను మాత్రమే వసూలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. తమ ఇష్ట ప్రకారం రుసుములు వసూలు చేసి రోగులకు, రోగుల బంధువులకు ఇబ్బందులు కలుగజేస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న : రహదారి భద్రతపై మీరు తీసుకునే ప్రత్యేక చర్యలు ఏమైనా ఉన్నాయా?**

**డిటిసి :** రహదారి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే కచ్చితంగా రహదారి భద్రత నియమాలను పాటించాలి. రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. అందులో భాగంగానే ఆటో డ్రైవర్లకు పలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించాం.

**ప్రశ్న : రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండడానికి గల కారణాలు, ప్రమాదాల తీవ్రతను తగ్గించడానికి తీసుకునే చర్యలు ఏమిటి?**

**డిటిసి :** రాష్ట్రంలో గతేడాది 25 వేల రోడ్డు ప్రమాదాలు జరగగా వాటిలో 12 వేల మంది మరణించారు. 27 వేల మంది గాయాలపాలయ్యారు. ఏలూరు జిల్లాలో గతేడాది 633 రోడ్డు ప్రమాదాలు జరగగా 254 మంది మృతి చెందారు. 617 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. 2024లో గత నెల వరకు 419 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వీటిలో 214 మంది మృత్యువాత పడ్డారు. 440 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అందరూ రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండి నియమ నిబంధనలకు అనుసంధానంగా మాత్రమే వాహనాలను నడిపితే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించవచ్చు.

**ప్రశ్న : రోడ్డు ప్రమాదాల నివారణకు మీరు చేసే ప్రత్యేక కార్యక్రమాలు ఏమైనా ఉన్నాయా?**

**డిటిసి :** రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వాడకం తప్పనిసరని రోడ్ సేఫ్టీ విభాగం ఛైర్మన్, కలెక్టర్ ఆదేశాలతో నూతన ద్విచక్ర వాహనాలను అమ్మే సమయంలో వారికి హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. వాహనదారులకు హెల్మెట్లు విక్రయించాలని, లేకపోతే డీలర్లపై తగు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ద్విచక్ర వాహన డీలర్ల కు హెచ్చరికలు జారీ చేశాం. అంతేకాకుండా ద్విచక్ర వాహన విక్రయ డీలర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించాం. జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖాధికారులు పాఠశాల, కళాశాల బస్సులు, ద్విచక్రవాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు.

**ప్రశ్న :** సీసీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారా? వాటి వివరాలు ఏమిటి?

**డిటిసి :** నెల రోజులుగా సీసీ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. సీసీ బస్సులను తనిఖీ చేయడానికి మరొక ప్రత్యేక కారణం కూడా ఉంది. ఈ బస్సుల్లో సరుకు రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు వీటిపై తనిఖీలు నిర్వహిస్తున్నాం. పలు బస్సులపై కూడా కేసులు నమోదు చేశాం. ఈ తనిఖీలు జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల్లో ప్రయాణికుల వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినవాటిపై కేసులు నమోదు చేస్తున్నాం. **ప్రశ్న :** ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ బస్సులపై తనిఖీలు జరుగుతున్నాయా? వాటి వివరాలు ఏమిటి?

**డిటిసి :** ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు వంటి వాటిని తరచూ తనిఖీ చేస్తున్నాం. ప్రతి ఒక్క పాఠశాల, కళాశాల బస్సుల డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం.

**ప్రశ్న : ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి?**

**డిటిసి :** ప్రజలకు ఆన్‌లైన్‌లో ఏ సమస్యలు ఉన్నా దళారీ వ్యవస్థను కాని, ప్రయివేట్ వ్యక్తులను కాని సంప్రదించొద్దు. నేరుగా కార్యాలయంలో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. కార్యాలయంలో సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక విభాగం అందుబాటులో ఉంది. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చు. సమస్యలు వెంటనే ఆయా విభాగాల ద్వారా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తాం. ప్రజలు గమనించాలి.

## జగన్మోహన్‌రావు మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

లయనిజంలో అంతర్జాతీయ గుడ్ విల్ ఆఫ్ అంబాసిడర్ అవార్డు గ్రహీత, లయన్స్ పూర్వపు గవర్నర్ డాక్టర్ యార్లగడ్డ జగన్మోహన్‌రావు (85) శనివారం రాత్రి స్థానిక ఎన్ఆర్ పేటలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. హేలాపురి లయన్స్ క్లబ్ ద్వారా గత 48 సంవత్సరాలుగా ఏలూరు ప్రజలకే కాకుండా లయనిజం ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో అనేక సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించారు. విశాఖపట్నంలో లయన్స్ కేన్సర్ హాస్పిటల్ ఏర్పాటులో, విజయవాడలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటులో, దెందులూరులో లయన్స్ ఐటిఐ, ఏలూరులో కెవిహెచ్ఎల్ డిగ్రీ కళాశాల నిర్మాణంలో ఆయన కృషి మరువలేనిది. విద్య, వైద్య, సామాజిక సేవా రంగాల్లో అనేక సేవలు అందించారు. ఆయన మృతికి హేలాపురి లయన్స్ క్లబ్ సభ్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మానవత సంస్థ సభ్యులు, అభినయ నృత్యభారతి సభ్యులు, రోటరీ క్లబ్ సభ్యులు, వివిధ రంగాల ప్రముఖులు, ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి, లయన్స్ అంతర్జాతీయ నాయకులు చిగురుపాటి వరప్రసాద్, లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణు బాబు, ఉప గవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు, రమేష్ హాస్పిటల్స్ ఛైర్మన్ మద్దిపాటి సీత రామమోహనరావు, ఉషా బాలకృష్ణారావు, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ దొంతంశెట్టి బసవరాజు, విశ్రాంత కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, అభినయ నృత్యభారతి వ్యవస్థాపకులు నాట్యాచార్య దువ్వి హేమసుందర్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 10న నిర్వాసితుల సదస్సు

ప్రజాశక్తి - కుక్కునూరు

ఈ నెల పదో తేదీన వేలేరుపాడులో జరిగే నిర్వాసితుల సదస్సును విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన మండల కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నిర్వాసితుల సమస్యలపై తలపెట్టిన సదస్సుకు ఏడు ముంపు మండలాల నిర్వాసితులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతున్న నిర్వాసితులను ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. సర్వేల సాకుతో పరిహారం ఇవ్వకుండా అటు ప్రభుత్వం ఇటు అధికారులు కాలయాపన చేస్తున్నారని తెలిపారు.

**మాజీ ఎంఎల్ఎ బాలరాజుకు కరపత్రం**

మండలంలోని దాచవరంలో ఓ ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన పోలవరం మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజుకు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య కలిసి పోలవరం నిర్వాసితుల సదస్సు కరపత్రాన్ని అందించారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించే బాధ్యత తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే సిఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. నూజివీడు పట్టణ టూ వీలర్ మెకానిక్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథికి మెకానిక్ యూనియన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ మెకానిక్ యూనియన్ కమ్యూనిటీ హాల్ కోసం స్థల సేకరణపై సమీక్షిస్తానన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. అర్హులైన ప్రతి మెకానిక్ సోదరునికి పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. వచ్చే మార్చి నుంచి హౌసింగ్ నిర్మాణానికి సుమారు రూ.మూడు లక్షల వరకు ప్రభుత్వం అందిస్తుందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని పక్కా ఇళ్లు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఇంటి నిర్మాణం చేపడితే తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇళ్లను నిర్మించి అద్దెకు కూడా ఇచ్చే గొప్ప అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 25 లక్షల ఇళ్లు కట్టించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో కలిపి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రిని యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, టిడిపి నాయకులు జగదీష్, దుర్గాప్రసాద్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మండవల్లి

ప్రజలే స్వయంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేలా శిక్షణ ఇచ్చి చైతన్య పరచడమే ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక పని అని సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు అన్నారు. మండల పరిషత్ పాఠశాల-2లో మండలాధ్యక్షుడు టి.అప్పారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కమిటీని ఎన్నుకుని మాట్లాడారు. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఉత్తమ పౌరులను తయారు చేయడమే లక్ష్యంగా ఐక్యవేదిక పని చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా రాష్ట్రంలో ప్రజా ఉద్యమం చేపట్టి శ్రమించి పనిచేస్తుందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి రాజ్యాంగం గ్రామసభలు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగించి ప్రజలను చైతన్య పరచి ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులన్న విషయానికి వారికి తెలియపరిచేలా చేయడమే వేదిక ముఖ్య ఉద్దేశమన్నారు. నూతన కమిటీ సభ్యులు కూడా ఆ విధంగా ప్రజలను చైతన్య పరచాలని ఆయన కోరారు. 2024-2026 సంవత్సరానికి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల శాఖలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంజాల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ ఎస్.విజయ్‌కుమార్, బండారు వెంకయ్య, బండి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా కుందేటి అర్జునరావు, ఉపాధ్యక్షులుగా, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, బోధ నాగరాజు, కార్యదర్శిగా వెలగబెల్లి బేబి, సరోజిని, వరద శ్యామ్, పొన్నూరు రామచంద్రరావు, కోశాధికారి గట్టి అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా గుడివాడ గణేష్, జ్యోతి, కె.మార్కు, రోజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామసభపై సమాచార హక్కు చట్టంపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## కుక్కునూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - కుక్కునూరు

పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో స్థానిక శ్లోక కాన్సెప్ట్ స్కూలులో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 300 మంది రోగులకు షుగర్, బిపి, ఇసిజి పరీక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్స్ యజమాన్యాన్ని కుక్కునూరు మండల పరిసర ప్రాంత ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ భీమ్‌రెడ్డి బాబు రెడ్డి, చావా శివరామకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది మార్కెటింగ్ టీమ్, శ్లోక కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం మాదినేని శ్రీనివాస్, పిచ్చుక మనోజ్ పాల్గొన్నారు.

**బొర్రంపాలెంలో...**

**టి.నరసాపురం :** మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో ఆదివారం జంగారెడ్డిగూడెం కాటన్ దొర ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 220 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత వైద్య పరీక్షలు కూడా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యురాలు మల్లిక భార్గవి తెలిపారు.

## ఘనంగా శ్రీవారి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సుధాకరరావు పుట్టినరోజు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త, ఆలయ ఛైర్మన్ రాజా సూరనేని వెంకట సుధాకరరావు 84వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. సుధాకరరావుకు గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వసతి సౌకర్య పథకం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు నివృత్తిరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎస్ఎన్. మూర్తి, ఆలయ ఇఇ భాస్కర్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# చింతమనేని కుట్ర వల్లే నాపై అసత్య ఆరోపణలు

## దెందులూరు మాజీ ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్యచౌదరి

ప్రజాశక్తి - దెందులూరు

గత రెండు రోజులుగా తన ఇంటి ముందు కూటమి నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలు, అక్రమ ఆందోళనపై దెందులూరు మాజీ ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొల్లేరు ప్రాంతంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం అందించానని చెప్పారు. ప్రస్తుత ఎంఎల్ఎ చింతమనేని చేస్తున్న కుట్ర రాజకీయాల్లో భాగంగా గ్రామస్తులను వారి చెరువులను పట్టుకోనియకుండా అడ్డంకులు సృష్టిస్తూ, లీజు విషయంలో భయపెట్టడమే కాకుండా, వారిని ప్రత్యేకంగా పిలిపించి నాపై అసత్య ఆరోపణలను చేయడంతో పాటు అక్రమ ఆందోళన చేయాలని బెదిరించినట్లు తనకు సమాచారం ఉందని తెలిపారు. 2014-19లో కూడా గ్రామస్తులను బెదిరించి కొల్లేరు ప్రాంతంలోని అనేక గ్రామాల్లో చేపల లీజుల విషయంలో చాలా అరాచకాలు చేసిన చరిత్ర ఉన్న చింతమనేని, మళ్లీ దౌర్జన్యాలు, దొంగ కేసులు పెట్టడం వంటి వేధింపులను మొదలెడతారని భయపడి, కొందరు ఇష్టం లేకున్నా కూడా ఆ ఆందోళనలో పాల్గొంటున్నట్లు, అటువంటి వారి పరిస్థితిని తాను అర్థం చేసుకుంటున్నట్లు అబ్బయ్య చౌదరి చెప్పారు. కొల్లేరు గ్రామాల్లోని అక్రమాలను తాను సమర్థవంతంగా అరికట్టి, శాంతియుత పరిస్థితులను నెలకొల్పానని, ఇప్పుడు మళ్లీ తన ఆధిపత్యం కోసం, సమస్యలను సృష్టించాలని కుట్ర పన్ని, విభజించి పాలించే ఒక పథకం ప్రకారం చింతమనేని తలపెట్టిన ఈ దుర్మార్గ చర్యలను ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొల్లేరులో ఒక్క ఎకరం అయినా తన పేరు మీద ఉందని రుజువు చేస్తే, తాను రాజకీయాల నుంచి దూరం అవుతానని, ఒక వేళ రుజువు చేయలేని పక్షంలో వారు ఏం చేస్తారో చెప్పాలని ఆయన సవాల్ చేశారు. ఇప్పుడు ఆందోళన చేస్తున్న శ్రీపర్రు, కోమటిలంక గ్రామాల ప్రజలకు తాను సుమారు రూ.70 కోట్లతో సంక్షేమాభివృద్ధి అందించిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని, ఆందోళనలో పాల్గొంటున్నవారికి తాను డబ్బులు ఇవాలన్న డిమాండు సరైంది కాదని అబ్బయ్య చౌదరి అన్నారు. తాను డబ్బులు ఇవ్వాలని ఆరోపిస్తున్న వాళ్లు తన దగ్గరికి వచ్చి ఎప్పుడైనా మాట్లాడవచ్చన్నారు. ఇకనైనా టిడిపి నాయకులు ఇటువంటి నీచ ప్రయత్నాలు మాని, దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిపై ద ష్టి పెట్టాలన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుకు చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. ఏలూరులోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయానికి ఆదివారం వినతులందించేందుకు, తనను కలిసేందుకు వచ్చిన వారిని ఎంఎల్ఎ చంటి కలిసి సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అస్తవ్యస్త పాలన వల్ల ప్రజారోగ్యం పడకేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యానికి బాటలు వేసేలా మేలు కారక నిర్ణయాలు తీసుకుంటూ వస్తున్నామన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వాసుపత్రులన్నింటినీ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 343/2022**

**బిట్వీన్:**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
బొర్రా శివకుమార్ అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

**సమన్స్ టు:**
D-1: బొర్రా శివకుమార్, S/o. శంకరనారాయణ, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 18-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 215/2023**

**బిట్వీన్:**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
వెలగన లక్ష్మీకొండ అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

**సమన్స్ టు:**
D-1: వెలగన లక్ష్మీకొండ, W/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-112, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 22-5-8, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 19-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 235/2022**

**బిట్వీన్:**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది
అండ్
ఆరేపల్లి నాగేశ్వరరావు అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

**సమన్స్ టు:**
D-1: ఆరేపల్లి నాగేశ్వరరావు, S/o. నారాయణమూర్తి, డోర్ నెం. 4-102, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల బాలఫణి, S/o. యర్రయ్య, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 19-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

**వేలం ప్రకటన**
**మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
**E.P.No.27/2019 in O.S.No.317/2014**
Between:
DHR: Tripurari Butchiraju
And
JDR's : Gostu Venkata Satyanarayana (Died), Gostu Pushpa Venkata Rama Suvarchala and 3 Others, Bantumilli Road, Gudivada.

పై నెంబరు E.P గ్రంథములో DHR కు రావలసిన డిక్రీ బాకీ నిమిత్తము JDR's తాలూకు E.P Schedule ఆస్తిని వేలం వేయు నిమిత్తము ది.**23-12-2024** సం॥ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట పై సమయం లగాయితు పైకోర్టు వారి యెదుట JDR తాలూకు షెడ్యూలు ఆస్తి వేలం వేయబడును గాన వేలం పాటలో పాల్గొను వారు పాల్గొని పాటపాడుకోవలసినదిగా యావన్మందికి తెలియపర్చుడమైనది.

**Schedule**

West Godavari District, Palakol Mandal, Palakol SRO Office, Palakol Municipality, RCC Building bearing D.No.6-2-56, in an extent of 128.7 Sq yards of site and a RCC building there is with in the following boundaries.
**East:** Municipal Road, **South:**Properry sold to Velpuri Sarojini, **West:** Municipal Tank. **North:** Property of Palepu Samudrudu.
With in the above boundaries RCC building in an extent of 128.7 Sq. Yards with all its accessories, easementary rights with electricity service etc.,
DHR Value : Rs.10,00,000/-
Amin Value : Rs.12,00,000/-

**ఎన్.ఆనంద చక్రవర్తి,** అడ్వకేట్
Narsapur నరసాపురం.
Dt.7-12-2024 సెల్:98491 45267